# తాగునీటి సమస్య పరిష్కరించాలి

## అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టాలి: సిపిఐ పార్టీ కన్వీనర్ నర్రా శ్రావణ్




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 6:** మంచినీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని, అంతర్గత రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సిపిఐ పార్టీ కన్వీనర్ నర్రా శ్రావణ్ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణలో భాగంగా శనివారం పురపాలక సంఘ పరిధిలోని 21,22,23,24,25,26,36 వార్డుల సమావేశం షాదిఖానలో జరుగగా,ఈ సభ లో 25 వ వార్డు సమస్యలపై సభ లో పాల్గొన్న 25 వ వార్డు సిపిఐ కన్వీనర్ నర్రా శ్రావణ్ మాట్లాడుతూ 25 వ వార్డు లో చాలా సమస్యలు పేరుకపోయాని ముఖ్యంగా మిషన్ భగీరథ నీరు ఇంటింటికీ అందించడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని వచ్చిన కొద్దిపాటి నీరు కూడా సరిగా రావడం లేదని అన్నారు. వార్డు లో మిషన్ భగీరథ నీరు చాలా వరకు లీకేజీ వలన చాలా నీరు వృధా అవుతుందని వెంటనే మిషన్ భాగీరథ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లీకేజీల సమస్యను పూర్తి గా నివారించాలని డిమాండ్ చేశారు 25 వ వార్డు లో రోడ్ లేని గల్లీలు చాలా ఉన్నాయని వెంటనే రోడ్ ను వేయాలని కోరారు. ఇనిటింటికి ఇంకుడు గుంతలు వేసుకోవాలని సూచిస్తున్న ప్రభుత్వం గతం లో మరుగుదొడ్ల విషయం లో ఏ విధంగా ప్రభుత్వం చొరవ తీసుకొని కట్టించిందో ఇంకుడుగుంతల విషయం లో కూడా అదే విధమైన చెర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో వివిధ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్, వార్డు ఆఫీసర్లు,ఆర్పీ లు ,సిపిఐ పార్టీ నుండి మంద శంకర్, తండా శ్రీనాథ్, మంచినీళ్ల రాకేష్, లు పాల్గొన్నారు.

# టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 6:** 100రోజుల టీబీ స్క్రినింగ్ కార్యక్రమంలో భాగంగా ఇంద్రపాలనగరంలో అనుమానిత టీబి వ్యాధి గ్రస్థులకు ఎక్సరే తీయడం జరుగుతుంది గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడం జరిగిందిఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి నరేందర్, వార్డ్ సభ్యులు, సీనియర్ నాయకులు సింగణబోయిన జంగయ్య, జిట్టబోయిన వెంకటేష్, గోల్లేపల్లి యాదయ్య, బొల్ల నర్సింహా,ఎర్రం దాస్,మంటి బిక్షపతి,శివగల్ల ముత్యాలు, పగుడాల రామచంద్రం, వైద్య అధికారులు జి. గోపాల్ హెచ్ ఈ ఓ ఎం. వాణిశ్రీ సూపర్ వైజర్. వి అరుంధతి ఏఎన్ఎం జానకమ్మ ఎస్ టి ఎస్. అశ్విని ఎస్ టి ఎల్ ఎస్ ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ కార్యక్రమం





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 6:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున నీర్నంల నిధాన్ పల్లి శోభనాద్రిపురం లక్ష్మాపురం ఇంద్రపాలనగరం గ్రామాల్లో వివిధ శాఖల అధికారుల సమక్షంలో గ్రామ సర్పంచుల అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగినదిఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి ఎంపీ ఓ రాహుఫ్ అలీ ఏవో ఎజాజ్ అలీ ఖాన్. ఆర్ ఐ శోభ వివిధ రకాల కు సంబంధించిన ఏఈలు జి పి ఓ లు వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకేరోజు రెండు ట్రాక్టర్ ప్రమాదాలు..! మైనర్ల చేతుల్లో స్టీరింగ్.. ప్రాణాలతో చెలగాటమా..?

- బక్కతండ శివారులో వరుస ఘటనలు.. ఇసుక దందా వెనుక నిర్లక్ష్యం బట్టబయలు
- అధికారుల కళ్ల ముందే అక్రమ రవాణా.. అయినా చర్యలు శూన్యం
- ప్రాణం పోయాకే మేల్కొంటారా..? రెవెన్యూ, పోలీస్ శాఖలను నిలదీస్తున్న ప్రజలు





**తొలి అక్షరం/నర్సింహులపేట, జూన్ 06:** నర్సింహులపేట మండల కేంద్రంలోని బక్కతండ శివారు మరోసారి అక్రమ ఇసుక రవాణా ప్రమాదాలకు వేదికగా మారింది. ఒకేరోజు రెండు ట్రాక్టర్లు ప్రమాదాలకు గురికావడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మరింత కలవరపెట్టే విషయం ఏమిటంటే ఈ ట్రాక్టర్లను నడుపుతున్న వారు మైనర్లు కావడమే. ఉదయం జరిగిన ప్రమాదం మరవకముందే మరో ట్రాక్టర్ ప్రమాదానికి గురికావడం వెనుక అసలు కారణం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుభవం లేని బాలుర చేతుల్లో ట్రాక్టర్ల స్టీరింగ్ పెట్టి ఇసుక రవాణా చేయించడం ఎంత ప్రమాదకరమో ఈ ఘటనలు స్పష్టం చేస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. రోజువారీ కూలీ కంటే కొంత ఎక్కువ డబ్బు వస్తుందనే ఆశతో చిన్నారులను ట్రాక్టర్లపైకి ఎక్కిస్తున్న యజమానులు, వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేదు… అనుభవం లేదు… ప్రమాదాలపై అవగాహన లేదు… అయినా ఇసుక దందా కోసం మైనర్లను వినియోగించడం ఎంతవరకు సమంజస మని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా, మైనర్ డ్రైవర్ల అంశాలపై అనేకసార్లు వార్తలు వెలువడినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నా, వాగుల నుంచి ఇసుక తరలిపోతున్నా, మైనర్లు వాహనాలు నడుపుతున్నా సంబంధిత శాఖలు ఎందుకు స్పందించడం లేదని నిలదీస్తున్నారు. “అధికారులకు ఈ దృశ్యాలు కనిపించడం లేదా..? లేక కనిపించినా చూడనట్లు వ్యవహరిస్తున్నారా..?“ అనే ప్రశ్నలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన ప్రతిసారి కొద్దిసేపు హడావిడి చేసి మళ్లీ మామూలుగా వదిలేయడం వల్లే అక్రమ రవాణాదారులకు ధైర్యం పెరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక తల్లి తన కుమారుడిని పనికి పంపితే సాయంత్రం క్షేమంగా ఇంటికి వస్తాడనే నమ్మకంతో ఉంటుంది. కానీ ఇలాంటి పరిస్థితుల్లో మైనర్లు ప్రమాదాలకు గురైతే ఆ తల్లి గుండె కోతకు బాధ్యత ఎవరు వహిస్తారు..? ప్రాణం పోయిన తర్వాత పరామర్శలు, సానుభూతి ప్రకటనలు ఇచ్చినా ఆ కుటుంబానికి జరిగిన నష్టం భర్తీ అవుతుందా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని, మైనర్లతో వాహనాలు నడిపిస్తున్న ట్రాక్టర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని బక్కతండ వాసులు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సూదుల చంద్రారెడ్డి మరణం చాలా బాధాకరం

- జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 6:**రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన సూదుల చంద్రారెడ్డి తెలంగాణ కోసం పోరాటం చేసిన వ్యక్తుల్లో సిరిపురం గ్రామంలో మొదటి వరుసలో ఉంటారని. చంద్రారెడ్డి యొక్క మరణం చాలా బాధాకరమని ఆయన యొక్క మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఆయన యొక్క అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి మైనార్టీసీల అధ్యక్షులు ఎండి ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్లకు శుభాకాంక్షలు తెలిపిన దరిపల్లి ప్రవీణ్ కుమార్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 6:** ఆలేరు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలలో పాల్గొన్న దరిపల్లి ప్రవీణ్ కుమార్ యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి సేవాదళ్ నాయకులు వీరితోపాటు కాంగ్రెస్ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ పిట్టల బాలరాజ్ గుమ్మడిల్లి రమేష్, వాజీద్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌లోని అన్ని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి: ఎన్‌పీడీసీఎల్‌కు ఎంఐఎంనేతల వినతి




**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ జూన్ 6:** తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పీడీసీఎల్) వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక-1 ప్రత్యేక అధికారి, రిటైర్డ్ జడ్జి ఎస్.వి. వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో కరీంనగర్ టవర్ సర్కిల్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో AIMIM కరీంనగర్ టౌన్ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సాబ్ ఆదేశాల మేరకు ఎంఐఎం టౌన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అన్నెమల్ల సురేష్ వినతిపత్రం సమర్పించారు. నగరంలోని అన్ని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు భద్రతా పరమైన రక్షణ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఫెన్సింగ్‌పై సంబంధిత శాఖ ఉద్యోగి పేరు, హోదా, ప్రభుత్వ మొబైల్ నంబర్‌తో కూడిన సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనివల్ల విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రజలు నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ఎన్‌పీడీసీఎల్ మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ యాప్ ద్వారా విద్యుత్ ఫిర్యాదులు నమోదు చేయడం, ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన వైర్లు, ఇతర ప్రమాదకర పరిస్థితుల ఫోటోలను అప్లోడ్ చేసి ఫిర్యాదు చేసే సదుపాయం కల్పించాలని కోరారు. ప్రజల భద్రత, పారదర్శకత, బాధ్యతాయుత సేవల కోసం ఈ సూచనలను అమలు చేయాలని ఆయన ఎన్‌పీడీసీఎల్ అధికారులను కోరారు. ఎంఐఎంనాయకులు షకీలోద్దీన్ పాల్గొన్నారు.

# వ్యర్థాల దహనానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు: రూరల్ సీఐ అంజలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూన్ 6:** వ్యర్థాలను దహనం చేసే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు రూరల్ సీఐ అంజలి హెచ్చరించారు. శనివారం మండలంలోని ముడుపుగల్ గ్రామంలో గ్రామ పెద్దలు, రైతులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూకొంతమంది రైతులు తమ పొలాల్లో ఉన్న గడ్డి, వరి కొయ్య కాలును తొలగించడానికి తెలియక లేదా అనుకోకుండా, కావాలనే కొంతమంది నిప్పు పెడుతున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో పొలాల్లో ఎండిపోయిన వరి కొయ్య కాలు, గడ్డి ఎక్కువగా ఉండటం వల్ల ఆ మంటలు వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న ఇతర రైతుల పంటలకు అంటుకుంటున్నాయి. దీని వలన మామిడి తోటలు, పామ్ ఆయిల్ తోటలు, ఇతర వ్యవసాయ పంటలు దగ్ధమై రైతులకు తీవ్ర నష్టం కలుగుతోంది. అందువల్ల రైతులందరూ తమ పొలాల్లో గడ్డి, వరి కొయ్య కాలు లేదా ఇతర వ్యవసాయ అవశేషాలకు నిప్పు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడినట్లయితే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కల్లూరు విద్యార్థికి జాతీయ ఉపకార వేతనం

**• పియం శ్రీ పాఠశాలకు మరో గౌరవం**



**తొలి అక్షరం/కల్లూరు, జూన్ 6:** స్థానిక పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కల్లూరులో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి పాలపాటి దిలీప్ జాతీయ స్థాయి ఉపకార వేతనం కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. గత సంవత్సరం ఫిబ్రవరిలో నిర్వహించిన జాతీయ స్థాయి ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షలో పాల్గొన్న పాలపాటి దిలీప్, మండల స్థాయిలో అర్హత సాధించి తదుపరి ఎంపిక ప్రక్రియలో విజయవంతమయ్యాడు. తాజాగా విడుదలైన మెయిన్ మెరిట్ జాబితాలో చోటు సంపాదించి జాతీయ ఉపకార వేతనానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు తోటి విద్యార్థులు అభినందించి ఆశీర్వదించారు. విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# మీ అప్రమత్తతే మీ ఆస్తికి రక్షణ కవచం

**• దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి • ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు: కల్లూరు మండల ఎస్సై హరిత**

**తొలి అక్షరం/కల్లూరు, జూన్ 6:** ఇటీవల జిల్లాలో రాత్రి వేళల్లో ఇంటి దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని కల్లూరు మండల ఎస్సై హరిత తెలిపారు. ముఖ్యంగా ఎండల వలన చాలా మంది గ్రామాలలో రాత్రివేళ ఇంటి బయట వరండా లో నిద్ర పోయేటప్పుడు కూడా ఇంటి డోర్ కి తాళం వేసి ఉంచుకోండిరాత్రి పడుకునే ముందు ఇంటి ప్రధాన ద్వారం, వెనుక ద్వారం, అల్మారా లకు సరైన తాళాలు వేసుకున్నారో లేదో చెక్ చేసుకోవాలి. బంగారం, నగదు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం మంచిది. ఇంట్లో ఉంచితే



సురక్షితమైన ప్రదేశంలో ఉంచాలి. రాత్రిపూట ఇంటి బయట, మెట్ల వద్ద, పెరట్లో లైట్లు వేసి ఉంచాలి. చీకటి ప్రదేశాలే దొంగలకు అవకాశం. ఇంటికి తాళం వేసి ఊరెళ్తున్నట్లయితే ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా బీట్ కానిస్టేబుల్‌కు సమాచారం ఇవ్వాలి అని ఇరుగుపొరుగు వారికి కూడా చెప్పాలి అన్నారు. కాలనీలో కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగేవారు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి మరియు అట్టి సీసీ కెమెరాల యాక్సెస్ ను మాకు ఇస్తే పోలీస్ స్టేషన్ నుంచి కూడా చూడటం జరుగుతుంది అని అన్నారు. ఇది నేర నియంత్రణకు, నేరస్థులను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేశాము. బీట్ పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ సిబ్బందితో ప్రతి గ్రామంలో కాలనీలో నిఘా ఉంచాము. పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచబడింది అని తెలిపారు. ప్రజల సహకారం పోలీస్‌కు ఎంతో అవసరం.పోలీస్ డిపార్ట్మెంట్ తో పాటుగా మీరు కూడా అప్రమత్తంగా ఉండటం వలన దొంగతనాలు అరికట్టవచ్చునని అత్యవసర సమయంలో డయల్ 100 ద్వారా పోలీస్ ను వెంటనే సంప్రదించండి అని తెలిపారు.

# సునీల్ రావు వైఖరిపై బీఆర్ఎస్ ఫైర్.. క్షమాపణ చెప్పాలని డిమాండ్




**తొలి అక్షరం/కరీంనగర్ జూన్ 6:** మాజీ మేయర్ సునీల్ రావు రాజకీయ ప్రయోజనాల కోసం తరచూ పార్టీలు, వైఖరులు మార్చుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తీవ్ర విమర్శలు చేశారు. కరీంనగర్ నగరంలోని 47వ డివిజన్‌లోని 'మీకోసం' కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు అమలులో మాజీ ఎంపీ వినోద్ కుమార్ కీలక పాత్ర పోషించారని, గతంలో ఇదే విషయాన్ని స్వయంగా సునీల్ రావు అంగీకరించారని హరిశంకర్ గుర్తు చేశారు. అయితే ఇప్పుడు అదే అంశంపై భిన్నంగా మాట్లాడటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల కోసం కృషి చేసిన నాయకుల సేవలను విస్మరించి వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. సునీల్ రావు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వ నిధుల విషయంలో గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు కరీంనగర్‌కు తీసుకొచ్చిన నిధులు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు వివరించాలని హరిశంకర్ కోరారు. ఫ్లైఓవర్ నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, డంప్ యార్డ్ అభివృద్ధి, నవోదయ విద్యాలయం ఏర్పాటు వంటి అంశాలపై ఇచ్చిన హామీల అమలు స్థితిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నగర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుదక్షిణ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

**పుట్టినరోజు వేళ.. వందలాది మందికి ఆకలి తీర్చిన వైనం**

**సమాజ సేవలో గురుదక్షిణ సంస్థ: చంద్రకాంత్ జన్మదినం సందర్భంగా అన్నదాతల వితరణ**




**తొలి అక్షరం/హనుమకొండ జూన్ 06:** గురుదక్షిణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహోన్నత అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. అమెరికా లో స్థిరపడిన చంద్రకాంత్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆయన తల్లి టీచర్ ఇందిర మరియు సహోదరుడు ఇంద్రకాంత్ ఆర్థిక సహాయం, సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఒకపూట భోజనానికి నోచుకోని అనాథలు, అభాగ్యులు, కడు పేదలు, యాచకులు, రోజువారీ కూలీలు, వలస కార్మికులు మరియు ప్రయాణికులకు సంస్థ ప్రతినిధులు ఎంతో ప్రేమతో, తృప్తిగా భోజనాన్ని వడ్డించారు. సమాజంలో ఆకలితో అలమటించే వారికి అండగా నిలవడం ఎంతో గొప్ప సేవ అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. అన్నదానంలో పాల్గొన్న నిర్వాహకులు, అతిథులు చంద్రకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సేవా మహోత్సవంలో అన్నదాతలు (కుటుంబ సభ్యులు) స్వయంగా పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ... గురుదక్షిణ సంస్థ ద్వారా ఈ సేవా కార్యక్రమాన్ని



మొదలుపెట్టడానికి టీచర్ ఇందిర గారు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారని కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా వారు సంస్థకు పలుమార్లు తమ సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో చేపట్టబోయే 'నిత్యాన్నదాన సత్రం' నిర్మాణంలో కూడా తమ వంతు పూర్తి సహాయాన్ని అందజేస్తామని ఈ సందర్భంగా దాతలు ప్రకటించారు. శనివారం కుమారుని పుట్టినరోజు కావడం, అదేవిధంగా గురుదక్షిణ సంస్థ 4వ వార్షికోత్సవం ఒకే రోజు రావడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని దాతల కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. ఒకప్పుడు కేవలం ఇద్దరు, ముగ్గురితో ప్రారంభమైన ఈ అన్నదాన వితరణ.. ఇవ్వాళ దాతల మంచి మనస్సు, సహకారంతో ప్రతిరోజూ దాదాపు రెండు వందల మందికి పైగా ఆకలి తీర్చే స్థాయికి చేరడం అభినందనీయమన్నారు. ఈ 'నిత్యాన్నదాన యజ్ఞం' నిరంతరాయంగా, ఎక్కడా ఆగకుండా కొనసాగడానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని నిర్వాహకులు కోరారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే వారు, మరిన్ని వివరాలకై ధనలక్ష్మి శ్రీనివాస్ (ఫోన్: 7382873955) ని సంప్రదించవచ్చు.

# నమో యువ కాన్క్లేవ్‌కు ములుగు జిల్లా కన్వీనర్‌గా కత్తి హరీష్ గౌడ్...



**తొలి అక్షరం/ములుగు జూన్ 06:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అమలు చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన కార్యక్రమాలను యువతకు చేరవేసే లక్ష్యంతో చేపట్టిన "నమో యువ కాన్క్లేవ్" కార్యక్రమానికి ములుగు జిల్లా కన్వీనర్‌గా కత్తి హరీష్ గౌడ్‌ను రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా కత్తి హరీష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి జిల్లా కన్వీనర్ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, దేశాభివృద్ధికి సంబంధించిన అంశాలను యువతకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని, ఆ అభివృద్ధి ఫలాలు ప్రతి వర్గానికి చేరుతున్నాయని అన్నారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, యువ శక్తిని ఒక వేదికపైకి తీసుకువచ్చి దేశాభివృద్ధి దిశగా చైతన్యం కల్పించేందుకు "నమో యువ కాన్క్లేవ్" కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా యువతను భాగస్వాములను చేసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై యువతకు అవగాహన కల్పించడమే కాకుండా, వారి సూచనలు, అభిప్రాయాలను సేకరించి పార్టీ ఉన్నత నాయకత్వానికి చేరవేస్తామని పేర్కొన్నారు. ఈ నియామకం తనకు గౌరవంతో పాటు మరింత బాధ్యతను కూడా పెంచిందని, పార్టీ ఆశయాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని హరీష్ గౌడ్ స్పష్టం చేశారు. అలాగే ములుగు జిల్లాలో నమో యువ కాన్క్లేవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత అందరి సహకారం కోరారు. ఈ మేరకు ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వివరాలు వెల్లడించారు.

# సీతవానిగూడెంలో వార్డు సభ

**పారిశుధ్యం, వర్షాకాల సన్నద్ధత, మౌలిక వసతులపై విస్తృత చర్చ**




**తొలి అక్షరం/భూదాన్ పోచంపల్లి జూన్ 06 :** భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు సీతవానిగూడెం లోని ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో శనివారం నిర్వహించిన వార్డు సభలో ప్రజా సమస్యలు, పారిశుధ్య నిర్వహణ, వర్షాకాల సన్నద్ధత, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వార్డు కౌన్సిలర్ దేవరాయ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కో-ఆప్షన్ సభ్యుడు మద్ది మధుసూదన్ రెడ్డి, రెవెన్యూ అధికారి ఇన్‌చార్జి, సీనియర్ అసిస్టెంట్ పి. ఆదిత్య, వార్డు అధికారి సుభాష్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు. సమావేశంలో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు2026పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం తమ ఇళ్లలోనే తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారులు వివరించారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల శుభ్రత, చెత్త పేరుకుపోకుండా చర్యలు, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు, దోమల వ్యాప్తి నివారణ కార్యక్రమాలపై ప్రత్యేక చర్చ జరిగింది. ప్రజలు తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని అధికారులు తెలిపారు. వార్డులో వీధి దీపాల నిర్వహణ, మరమ్మతులు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యాలు, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. వార్డు అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలను నమోదు చేసి వాటి అమలుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.భూగర్భ జలాల పరిరక్షణలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం ప్రాముఖ్యతను వివరించిన అధికారులు, ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలని కోరారు. ప్రకృతి వనరుల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సభలో పాల్గొన్న వార్డు ప్రజలు తమ ప్రాంతాలకు సంబంధించిన సమస్యలు, అవసరాలు, అభివృద్ధి ప్రతిపాదనలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో వార్డును ఆదర్శవంతమైన పరిశుభ్ర, సౌకర్యవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

